


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 31 మార్చి 2025 10 పేజీలు




# కనిపించిన నెలవంక..

# నేడే రంజాన్ పండుగ



**సూర్య, వీణవంక:**

పవిత్ర రంజాన్ నెల ముగియనుంది.ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఆనందంగా పండుగను జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈద్ ఉల్ ఫితర్ ఒక నెల పాటు సాగే ఉపవాసం ముగింపును సూచిస్తుంది. అయితే నెలవంక కనిపించిన తర్వాతే రంజాన్ పండగ ముగుస్తుంది. భారతదేశంలో పవిత్ర రంజాన్ మాసం మార్చి 2న ప్రారంభం అయ్యింది. అంటే ఈద్ ఉల్ ఫితర్ నేడు జరుపుకోనున్నారు. షవ్వాల్ మొదటి తేదీన ఈద్ జరుపుకుంటారు. ఈ రోజున, ఈద్గాలో ప్రార్థనలు చేస్తారు. ప్రజలు ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈ రోజున, తీపి సేవైయన్‌తో పాటు, వివిధ రకాల వంటకాలను తయారు చేస్తారు. ఈద్ పండుగ దృష్ట్యా ఏర్పాట్లు పూర్తి చేశారు. 2లో..



## బియ్యం ఖర్చంతా

# కేంద్రమే భరిస్తోంది

- ప్రధాని ఫోటోలు కూడా పెట్టాల్సిందే
- కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకింది
- ఫోన్ ట్యాపింగ్ కేసును పూర్తిగా నీరుగార్చారు
- ఆర్‌ఎస్‌ఎస్ ఏనాడూ ఉగ్రవాదులను పెంచి పోషించలేదు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యం ఖర్చంతా కేంద్రమే భరిస్తోంది...ఒక్కో కిలోకు రూ.40లు మోదీ సర్కారే చెల్లిస్తోంది.సన్న బియ్యంవల్ల రాష్ట్ర ప్రభుత్వంపై కిలోకు పడే భారం రూ.10 మాత్రమే ..రాష్ట్ర సర్కార్ చేసే ఖర్చు కంటే మూడు రెట్లు అదనంగా మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.వెంటనే రేషన్ షాపులతోపాటు అంతటా ప్రధాని ఫోటోలు కూడా పెట్టాల్సిందేనని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని తన (మిగతా 2లో)

# ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం

- మాట ఇస్తే మడమ తిప్పం
- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ లో ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద మరింత నాణ్యమైన బియ్యం అందించడానికి ఒక చారిత్రాత్మక ముందడుగు సన్న బియ్యం పంపిణీ అని వివరించారు. తెలంగాణలో 2.81 కోట్ల మంది రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచిత బియ్యం పంపిణీ పథకానికి నిధులు సమకూర్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తాజాగా రేషన్ కార్డులను జారీ చేయాలని, కొత్త కుటుంబ సభ్యులను కూడా చేర్చాలని నిర్ణయించిందని, (మిగతా 2లో)




# కనిపించిన నెలవంక.. నేడే రంజాన్ పండుగ

**సూర్య, వీణవంక:**

రంజాన్ లేదా రమదాన్ ఇస్లామీయ చంద్రమాస పంచాంగంలో తొమ్మిదవ నెల అని అర్థం. పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది "రమదాన్" మాసంలోనే.... రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు, ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే, దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లింలు చాంద్రమాన కేలండర్ ను అనుసరిస్తారు. చాంద్రమానాన్న అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే....! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం అని అర్థం.

**- ఉపవాసం....**

ఖురాన్ ప్రకారం రమదాన్ నెలలో విధిగా ఆచరించవలసిన నియమం ' ఉపవాసం'. ఈ ఉపవాసాన్ని పార్సీ భాషలో ' రోజా ' అని అంటారు. "సౌమ్" అని అరబ్బీ లో పిలుస్తారు. ఈ ఉపవాస విధిని గురించి దివ్యఖురాన్ గ్రంథం. విశ్వాసులారా....! గత దైవ ప్రవక్తలను అనుసరించే వారికి ఎలా ఉపవాసాలు విధిగా నిర్ణయించబడ్డాయో... అలాగే మీలో భయభక్తులు జనించిడానికి అదే విధంగా ఇప్పుడు మీకు కూడా ఉపవాసలు నిర్ణయించబడ్డాయని పేర్కొంది.

**- జకత్....**

జకాత్ రమదాన్ నెలలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం. సంపాదనాపరులైనవారు, సంపన్నులైనవారు రమదాన్ నెలలో ' జకాత్ ' అచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని ' జకాత్' అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు, కనకాలను ఏవైనా నిరుపేదలకు దానంగా ఇస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి, సంతోషంలో పాలుపంచుకునేందుకు ఈ ' జకాత్ ' ఉపయోగపడుతుంది.

**- ఫిత్రా.....**

జకాత్' తో పాటు ' ఫిత్రా' దానానికి రమదాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం దీన్ (ధర్మం) ఉద్బోదిస్తూవుంది. దీనినే ' ఫిత్రాదానం' అని పిలుస్తారు. ఉపవాస వ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల కృతజ్ఞతగా పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు.

**- షవ్వాల్....**

ఈ విధంగా రమదాన్ నెల అంతా పవిత్ర కార్యక్రమాలతో ముగుస్తూనే ' షవ్వాల్' ' నెలవంక ప్రత్యక్షమవుతుంది. ఈ నెలవంక దర్శనమిస్తేనే ముస్లిం సోదరులు ఉపవాసవ్రతాన్ని విరమించి, మరుసటి రోజు "ఈదుల్ ఫితర్" పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో సంతోషానందాలతో జరుపుకుంటారు. " షవ్వాల్' నెల మొదటి రోజున జరుపుకునే పండుగను ' ఈదుల్? ఫితర్ ' అని అంటారు.

**- ఈద్ ముబారక్.....**

నెల పొడుపుతో రమదాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినాన్ని "ఈద్ ఉల్ ఫితర్ " పండుగగా నిర్ణయిస్తారు. అల్లా రక్షణ, కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో ఈద్గాలో బారులు తీరి పండుగ నమాజ్ చేస్తారు. కొత్త వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో వాతావరణమంతా ఆహ్లాదకరమవుతుంది. ధనిక, బీద తారతమ్యం లేక, సహృదయాలతో సద్భావనలతో ఆలింగనం చేసుకుంటారు. ద్వేషాలన్నీ సమసి ప్రేమపూరిత భావం ఇనుమడిస్తుంది. ప్రత్యేకంగా సేమ్యాతో చేసిన ఖీర్ తినిపించుకొని ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులు కూడా కలిసి శు భాకాంక్షలు తెలియజేసుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి చిరుజీవితాన్ని ఆనందంతో నింపి పుణ్యకార్యాల వైపు దృష్టి మరల్చే రమదాన్ మాసం చైతన్యాన్ని కలిగించి ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది. ఈ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకుంటారు. ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి పండుగ నమాజును ఊరి బయట నిర్ణీత ప్రదేశాలైన ఈద్?గాహ్ లలో చేస్తారు. అనంతరం ఒకరికొకరు ' ఈద్? ముబారక్(శుభాకాంక్షలు)చెప్పుకుంటారు.

**- ఇఫ్తార్ విందు....**

ఈ నెలలో జరిగే ఇఫ్తార్ విందుల్లో ఆత్మీయత, సహృద్భావాలు ప్రసుష్టమవుతాయి. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృక్పథానికి ఇవి నిదర్శనం. ఈ విధంగా పవిత్ర ఆరాధనలకు ధార్మిక చింతనకూ, దైవభక్తికి, క్రమశిక్షణకూ, దాతృత్వానికి రమదాను నెల ఆలవాలం అవుతుంది. మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి మహమ్మద్ ప్రవక్త బోధించిన మార్గం సుగమం చేస్తుంది.

# బియ్యం ఖర్చంతా కేంద్రమే భరిస్తోంది

**(మొదటి పేజి తరువాయి)**



నివాసంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరికీ విశ్వావ సు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుత వా..కొత్త సంవత్సరంలో ప్రపంచ ప్రజలందరికీ శుభాలు కలిగించాలని కోరుకుంటున్ననని..ఈ సంవత్సరం ప్రజలందరికీ సమృద్ధిగా ఆదాయం పెరగాలి. సుఖ సంతోషాలతో గడపాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతోంది. మోదీ చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలి అని అన్నారు.కాంగ్రెస్ పాలనలో ఏ శాఖలో చూసినా అవినీతి రాజ్యమేలుతోంది.కాంగ్రెస్ నేత లకు 'కరప్షన్ వైరస్' సోకింది.కాంట్రాక్టుల దగ్గర నుండి పెండింగ్ బిల్లుల వరకు ప్రతి దాంట్లోనూ కమీషన్లు ఇవ్వనిదే పనిచేయడం లేదు.కాంగ్రెస్ కరప్షన్ వైరస్' మూలంగా అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతున్నారు అని అన్నారు.బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 'పింక్ వైరస్' సోకి తెలంగాణ ప్రజలు నష్టపోయారు.బీజేపీ చేసిన పోరాటాల వల్ల పింక్ వైరస్ పీడ విరిగింది 'కాంగ్రెస్ కరప్షన్ వైరస్' బారినుండి బీజేపీ ప్రజలను కాపాడుకుంటాం..పోరాటాలనే వ్యాక్సిన్ గా కాంగ్రెస్ అవినీతిపై యుద్ధం చేయబోతున్నాం అని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసును పూర్తిగా నీరుగారుస్తున్నారు.శ్రవణ్ రావుసహా అందరికీ బెయిల్ వచ్చేలా చేసి కాంగ్రెస్సే సహకరిస్తోంది అని అన్నారు.గత ఎలక్షన్ ముందు కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారు.కేసీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ కాపాడుతోంది.అందుకే ఏడాదిన్నరైనా అరెస్ట్ కాదు కదా... కనీసం నోటీసులిచ్చి విచారణ కూడా చేయండం లేదు అని అన్నారు.ప్రజలను దారి మళ్లించడానికి డీలిమిట ేషన్ పేరుతో డ్రామాలాడుతున్నాయి. దేశాన్ని విభజిస్తామంటూ బీఆర్ఎస్ నేతలు అవాకులు పేలుతూ దేశద్రోహానికి పాల్పడుతున్నారు .కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలూ మూడు కుమ్మక్కైనాయి.జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంటూ మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమైనది.మరి కొద్దిరోజుల్లో ఆ 3 పార్టీల అసలు రంగు బయటపడబోతోంది.బీఆర్ఎస్ కు అత్యధిక మంది కార్పొరేటర్లున్నా ఎందుకు పోటీ చేయడం లేదు? జీహెచ్ఎంసీలో బీజేపీకి సరిపడా బలం లేకపోయినా లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాం.. మజ్లిస్ ను గెలిపించే ందకు కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉండాలనుకంటోంది అని అన్నారు.వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలను తీసుకున్నాం.అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్ లో ఆమోదం పొందడం తథ్యం అని అన్నారు. ఆర్ఎస్ఎస్ దేశభక్తి కలిగిన పార్టీ... ఈ దేశ ధర్మం, సనాతన ధర్మం, హిందూ సమాజ సంఘటితం చేసేందుకు నిరంతరం క్రుషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ ..ఆర్ఎస్ఎస్ ఏనాడూ ఉగ్రవాదులను పెంచి పోషించలేదు.. ఉగ్రవాదులకు బెయిల్ కోసం ఏనాడూ పాటుపడ లేదు అని అన్నారు.ఒవైసీ ఆసుపత్రిలో ఉగ్రవాదులు దొరికారు... దారుస్సలాం టెర్రరిస్టులకు అడ్డాగా మారింది.ఆర్ఎస్ఎస్ ఆఫీసులో దేశభక్తిపరులుంటారు.మజ్లిస్ కు తెలంగాణ అంతటా పోటీ చేసే దమ్మే లేదు.అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి అమ్ముడుపోయే పార్టీ మజ్లిస్...ఒవైసీ కుటుంబ వ్యాపారాలను కాపాడుకునేందుకు ఏ పార్టీకైనా కొమ్ముకాసే తత్వం మజ్లిస్ ది .కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు దమ్ముంటే.... జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి వేర్వురుగా పోటీ చేయాలి.లేనిపక్షంలో ప్రజలు ఆ పార్టీలకు గుణ పాఠం చెప్పడం తథ్యం అని అన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం

**(మొదటి పేజి తరువాయి)**

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు (బీపీఎల్) ట్రై-కలర్ కార్డులు, దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు (ఏపీఎల్) గ్రీన్ కలర్ కార్డులు త్వరలో జారీ అవుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.అదేవిధంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో గతంలో ఉన్న రేషన్ కార్డులకు గాను 89 వేల కింటాళ్ల సన్న బియ్యం తో పాటు మరో పదివేల కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు కూడా బియ్యం పంపిణీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడంతో పాటు కొత్త రేషన్ కార్డుల పంపిణీకి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మాట తప్పం.. మడమ తిప్పం చేసేదే నిజాయతీగా చెప్తాం.. చెప్పింది నిబద్ధతతో నూటికి నూరు శాతం చేస్తాం.. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం తహశీల్దార్ కుమార స్వామి తో పాటు పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రేషన్ డీలర్ నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో వర్దినేని జన్మదిన వేడుకలు

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి స్పందన అనాధ శరణాలయంలో అనాధ పిల్లల మధ్య హుజురాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త సేవ్ ద ట్రీస్ చైర్మన్ వర్దినేని రవీందర్రావు తన జన్మదిన వేడుకలను ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు నూతన దుస్తులు పిండి వంటలు అందజేశారు. అనాధాశ్రమానికి అవసరమైన సహకారం అందిస్తానని అని తెలిపారు ఈ కార్యక్రమంలో రవీందర్రావు సతీమణి వర్దినేని లక్ష్మి, ప్రభాకర్ రెడ్డి అనాధ ఆశ్రమం నిర్వాహకులు పిల్లలు పాల్గొన్నారు

# నగునూరు గ్రామంలో ఘనంగా శ్రీ పద్మజగన్నాయక స్వామి జాతర

**సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్**



నగునూరు గ్రామంలోని తరతరాలుగా వస్తున్న శ్రీ పద్మ జగన్నాయక స్వామి జాతర ప్రతి ఉగాది రోజు పురస్కరించుకొని నగునూరు గ్రామం మరియు గ్రామ చుట్టుపక్క గ్రామాలు భక్తులు వారి మొక్కలు తీర్చుకోవడానికి వారి కోరిక నెరవేర్చుకోవడానికి అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి వచ్చి మొక్కలు తీర్చుకోవడం జరుగుతుంది. ఇది ప్రతి సంవత్సరం ఉగాది రోజు మాత్రమే ఈ జాతర కొనసాగుతుంది. ఈ ప్రత్యేకమైన జాతర కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా నిస్వార్ధ యూత్ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదా లను అందిస్తూ త్రాగునీటిని భక్తులకు అందుబాటులో ఉంచి వారికి అన్ని రకాల సేవలు అందించడం జరుగుతుంది..

# కొండపాకలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కొండపాక గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో, ఘన్మకుల గ్రామంలో గ్రామ ప్రజలు ఉగాది పర్వదినాన ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనమెత్తుకొని డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా వచ్చి పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పుచప్పుళ్లతో బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పెద్దలు, సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 31 మార్చి 2025




# పవర్లూమ్ పరిశ్రమపై కక్ష కట్టిన "సెస్" పాలకవర్గం

## - ఎనిమిది వేల మరమగ్గాలకు విద్యుత్ కనెక్షన్ తొలగింపు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమపై సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని సిరిసిల్ల పవర్లూమ్ అనుబంధ సంఘాల ఐక్యవేదిక ఆరోపించింది. ఆదివారం స్థానిక వస్త్ర వ్యాపార సంఘ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్ మాట్లాడుతూ సిరిసిల్లలో పవర్లూం పరిశ్రమ మానుగడను ప్రశ్నార్థకం చేసేలా సెస్ అధికారులు, పాలకవర్గం వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. గతంలో వినియోగించిన విద్యుత్తుకు బ్యాక్ బిల్లింగ్ సాకుగా చూపిస్తూ సిరిసిల్ల పట్టణంలోని సుమారు 250 మరమగ్గాల పరిశ్రమలకు విద్యుత్ కనెక్షన్లు తొలగించారని ఆయన అన్నారు. సెస్ అధికారుల చర్యలతో సుమారు 8 వేల మరమగ్గాలు ఆగిపోయాయని, పండుగ పూట కార్మికులు ఉపాధి కోల్పోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమకు విద్యుత్ కనెక్షన్లు మంజూరీ చేసినప్పుడు ఇచ్చిన నాలుగవ కేటగిరి ప్రకారం తాము విద్యుత్ బిల్లులు సక్రమంగానే చెల్లించామని, కానీ ఎవరో ఒకరు కోర్టుకు వెళ్లారన్న సాకు చూపించి లక్షలాది



రూపాయల బ్యాక్ బిల్లింగ్ వేసి, సెస్ అధికారులు సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమను వేధిస్తున్నారని ఆయన అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో బ్యాక్ బిల్డింగ్ సమస్యను తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వం బ్యాక్ బిల్డింగ్ సమస్యను పరిష్కరించే అంతవరకు పవర్లూమ్ యజమానులను వేధించొద్దని సెస్ పాలకవర్గం, ఎండికి సూచించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని, సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ లేకుండా చేయాలనే కుట్రతో సెస్ పాలకవర్గం పనిచేస్తుందని ఆయన అన్నారు.

**- రాజకీయ కారణాలతో విద్యుత్ కనెక్షన్లు తొలగింపు పవర్లూమ్ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి**

రాజకీయ కారణాలతో సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ యూనిట్లకు విద్యుత్ కనెక్షన్లు తొలగించారని చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ను బాదనాం చేసేందుకు సెస్ ఎండి, పాలకవర్గం కుట్రపన్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో పవర్ లూంలకు 50 శాతం విద్యుత్ సబ్సిడీకి సంబంధించిన ఒక్క రూపాయి ఇవ్వకపోయినా సెస్ అధికారులు ప్రశ్నించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బకాయిలు అంటూ సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారులు వెంటనే తొలగించిన విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించాలని లేకుంటే సిరిసిల్ల పవర్లూం అనుబంధ సంఘాల సమాఖ్య తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని పంతం రవి హెచ్చరించారు. సమావేశంలో పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్,వస్త్ర వ్యాపార సంఘం ప్రధాన కార్యదర్శి గౌడరాజు, సిరిసిల్ల వస్త్ర వ్యాపార ప్రముఖులు, పవర్లూమ్ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, చిన్న తరహా పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

# "మా "అనాధ వృద్ధులతో ఉగాది సంబురం

## - ఉగాది పచ్చడి పంపిణీ చేసిన ఆత్మీయ బృందం

## - వృద్ధురాలికి పచ్చడి తాగిపించిన నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్

**సూర్య గంభీరావుపేట**

తెలుగు సంవత్సరాది విశ్వవసు నామ నూతన సంవత్సరం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వృద్ధాశ్రమ ఆత్మీయ బృందంతో కలిసి నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్ ఉగాది వేడుకలను ఆనంద ఉత్సహాల మధ్య జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ ఆశ్రమ ఆత్మీయ బృందం వృద్ధులందరికీ గౌరవంతో పచ్చడిని తోసులను పంపిణీ చేసి వారికి ఆ భగవంతుడు ఆరోగ్యాన్ని శాంతిని ప్రశాంతతను కలిగించాలని వేడుకుని వారితో ఉగాది పచ్చడిని సేవించి పండగ ఆనందాన్ని పంచిపెట్టడం జరిగింది.



ఈ సందర్భంగా నిర్వాహకులు నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ వృద్ధుల చివరి మజిలీలో వారికి కావలసిన ఆరోగ్యాన్ని ఆనందాన్ని శాంతిని వారికి కలిగించే బాధ్యత మన పైన ఉందని వృద్ధులు ఎన్నడూ కూడా అభాగ్యులుగా అనాధలుగా ఉండకూడదని ఈ విశ్వవసు నామ సంవత్సరం వృద్ధుల్లో ఆనందంతోపాటు ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వృద్ధులందరికీ హృదయపూర్వక నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ ఆత్మీయ బృందం డాక్టర్ బొంగు మల్లేశం యాదవ్ ప్రముఖ శిల్పి చేపూరి సంతోష్ చారి తదితర మిత్రులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉగాది వేడుకలు

**సూర్య రుద్రంగి**

శ్రీ విశ్వావసునామ సంవత్సరాన్ని పురస్కరించు కొని రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన గ్రామాల్లో ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయ స్వామి, మార్కండేయ ఆలయాలల్లో అర్చకులు ఉదయం నుండే ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్చకులు, హరీష్ పంతులు



పంచాంగ శ్రవణం చదివి గ్రామస్తులకు వినిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ షడ్రుచుల ఉగాది ప్రతి ఇంటా ఆనందాలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ఈ కొత్త సంవత్స రంలో వర్షాలు బాగా కురుసి, పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు కొమురె శంకర్, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, గండి నారాయణ, పూదరి మహిపాల్, గడ్డం స్వామి, తర్రె లింగం, మంచె రాజేశం, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, గంగమల్లయ్య, మాడిశెట్టి ప్రభాకర్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన భాజపా నాయకులు

**సూర్య గంభీరావుపేట**

విశ్వావసు నూతన సంవత్సర ఉగాది పర్వదిన సందర్భం గా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను



కరీంన గర్‌లో గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ఆది వారం మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్,ఎక్కలదేవి మహేష్ యాదవ్,సీనియర్ నాయకులు సర్వోత్తమ్ ఎర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పంచాంగ పఠనం

**సూర్య బోయినపల్లి**

మండలం తడగొండ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాది పురస్కరించుకొని పంచాంగ పఠనం పండితులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చిందం రమేష్ ,మాజీ వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రం లోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరుకాపు సంఘా నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



శ్రీ రాజరాజేశ్వర సంఘం అధ్యక్షుడిగా మీసాల మల్లేశం, సభ్యులుగా నంద్యాడపు తిరుపతి, నంద్యాడపు సాయిరెడ్డి, నంద్యాడపు అంజయ్య, ఆకుల నర్సయ్యల ను ఎన్నుకోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో దూడ మృతి

**సూర్య కోనరావుపేట**

కుక్కల దాడిలో  దూడ మృతి చెందిన సంఘటన కోనరావుపేట మండలం నిజా మాబాద్ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన లంబ పుట్టయ్య రైతు తన గేదెలను గ్రామ శివారులోని కట్టేశాడు. ఉదయం వెళ్లి చూసేసరికి దూడ ను కుక్కలు దాడి చేసి చంపే



శాయి. గత 20 రోజుల క్రితం ఈర్ల లక్ష్మీనారాయణకు చెందిన రెండు దూడలను కుక్కలు దాడి చేసి చంపేశాయి. గంగిరెద్దుల వారికి చెందిన వేట కుక్కలు దూడలను చంపేశాయని బాధిత రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గంగిరెద్దుల కాలనీలోని వేట కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయినపల్లి**

ఉగాది పర్వదినం సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు  మేడిపల్లి సత్యంని బోయినపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కలసి శ్రీ విశ్వావసు నామ



సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాగుల వంశీ గౌడ్, చొప్పదండి నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి శాలివాహన శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుపుల ప్రవీణ్,ద్యావ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా భవన్లో పంచాంగ శ్రవణం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఆదివారం పండిత వేణుగోపాల కౌశిక చార్య ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే సంవత్సరంలో రాశులు, నక్షత్రాలు బలాలు వివరించారు అనంతరం మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ విశ్వా వసు నామ ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పంచాంగ శ్రవణం రాబోయే సంవత్సరానికి ఆశీర్వచనం. గత సంవత్సరం కన్నా ఈ ఏడాది అన్ని రంగాల్లో మరింత మెరుగ్గా ఉంటుందని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, హిందూ బంధువులందరికీ శుభం కలుగాలని కోరుకున్నారు. ప్రకృతి



సహకరిస్తుందని, వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని, పంటలు సంవృద్ధిగా పండుతాయి. రాష్ట్రంలో 45 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమం కోసం మెరుగైన రీతిలో సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల్లో రాష్ట్రాన్ని దేశములో ప్రథమ స్థానంలో నిలుపుతున్నారు. పేద వారికి పట్టెదన్నం అందించేందుకు దేశంలో మొదటి సారిగా బియ్యం వినియోగించేలా వుండెలా సన్నరకం బియ్యం ఒక్కరికీ 6 కిలోలు అందిస్తుండటం శుభసూచకం.ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రతి నిరుపేదకు అర్హత కార్డు.గతంలో అందరికీ రేషన్ కార్డులు లేకపోవడంతో సంక్షేమ ఫలాలు అందుకోలేక పోయారు. అందరికీ సంక్షేమ ఫలాల అందించాలనే ధ్యేయంతో అర్హులందరికీ అందిస్తాం అని తెలిపారు.నాలుగు దశాబ్దాల వివిధ హోదాల్లో ప్రజలకు సేవలు అందించాను. బాధ్యత గల పౌరుడిగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేలా కృషి చేస్తాను అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి జీవన్ రెడ్డి పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఉగాది జాతర ఉత్సవాలు

**- ఘనంగా స్వామివారి రథోత్సవం**
**- స్వామి వారికి రథంను బహుకరించిన మామిడి చిన్నయ్య పటేల్ వారసులు**

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో ఉగాది జాతర ఉత్సవాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వర్షకొండ గ్రామానికి చెందిన మామిడి చిన్నయ్య పటేల్ వారసులు రూపాయలు 3.50 లక్షలతో స్వామి వారి రాతోత్సవం ను తయారు చేయించి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు మామిడి సురేష్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు స్వామివారి రథోత్సవంను అందజేశారు. ఉగాది జాతర ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని రైతులు తమ ఎడ్లబండ్లను ట్రాక్టర్లను మామిడి ఆకులతో అందంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు పద్మశాలి సేవ సంఘం వారు స్వచ్ఛమైన చల్లని త్రాగు నీరు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం, మాజీ ఎంపిటిసి పొనకంటి వెంకటి, అర్చకులు చక్రపాణి మాధవ చార్యులు, అన్వేష్ చార్యులు, రామ్ చార్యులు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల కొరకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు

**- ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బడుగు బలహీన వర్గాల కొరకు అంబేద్కర్ తన కుటుంబం,జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద కార్యక్రమ నిర్వాహకులు,హైదరాబాద్ ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జగిత్యాల బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు, డిక్కీ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ




అంబేద్కర్ను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. మహిళలు రాజకీయాల్లో రానిస్తున్నారంటే అంబేద్కర్ కారణం, చదువు ద్వారా మాత్రమే సమాజంలో గౌరవించబడుతామని చెప్పిన అంబేద్కర్ బాటలో నడవాలని అభిప్రాయపడ్డారు. బాబా సాహెబ్ రాజ్యాంగంలో కల్పించిన రాజకీయ హక్కులతోనే బహుజనులు పదవులు పొందగలుగుతున్నారని, ఆ విధంగా తాను మున్సిపల్ చైర్ పర్సన్ కాగలిగాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తరి ప్రభాకర్, నర్ర రాజేందర్, మద్దెల నారాయణ, బొల్లం విజయ్, నక్క విజయ్, బండ శంకర్, తంగెల్లా సత్తయ్య, నకుమ్మల్ల లక్ష్మీనారాయణ, పులి గోవర్ధన్, కంటే అంజయ్య, గజ్జెల రాజు, దాసరి లచ్చయ్య, మ్యాదరి రమేష్, బొల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ను ప్రారంభించిన మండల విద్యాధికారి

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో ఆదివారం ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ ను మండల విద్యాధికారి నాగభూషణం చేతుల మీదుగా ప్రారంభించారు. ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూట్ అధినేత పాకాల రాజేష్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ



ఇషా కంప్యూటర్ వారు మాట్లాడుతూ బీర్పూర్ మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ను తుంగూర్ గ్రామంలో ప్రారంభించినట్టు తెలిపారు. చిన్న పిల్లలకు పెద్దలకు గృహిణులకు వేసవి సెలవులలో అన్ని రకాల బేసిక్ కోర్సుల నుండి అడ్వాన్స్ లెవెల్ ఏఐ టెక్నాలజీతో కంప్యూటర్ కోర్సులు నేర్పిస్తున్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ముందుగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు రెండు కోర్సులు ట్రైనింగ్ ఇస్తున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలు కంప్యూటర్ కోర్సుల వివరాల కోసం 9948536956, 9502252277 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు తుంగూరు గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగాది వేడుకల్లో ఎమ్మెల్సీ రమణ

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో కలిసి పంచాంగ శ్రవణం**

**సూర్య జగిత్యాల**



శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జరిగిన ఉగాది వేడుకల్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొన్నారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్లో జరిగిన వేడుకల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో కలిసి ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొని వేడుకలు నిర్వహించారు.

## ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రంలో ప్రతి ఏటా ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా నిర్వహించే ఎడ్ల బండ్ల పోటీలను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ రామచందర్ రావు, రాజేందర్ రెడ్డి,రమణ రావు,సుమన్, హరీష్, సుధాకర్, కృష్ణ రావు, శ్రీనివాస్,రాజేశం,మహేందర్,సంతోష్ అయ్యగారు, గ్రామస్తులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ యువచైతన్య యూత్ అధ్యక్షులు కాలువ హరీష్ నాన్న కాలువ బుచ్చన్న ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. వారివెంట మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ హరీష్, శ్రీనివాస్, రాజేశం తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్లు పంపిణి చేపించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని పురపాలక పారిశుద్ధ కార్మికులకు ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజామున కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు స్వీట్ల పంపిణీ చేశారు. పట్టణంలోని టవర్ ప్రాంతంలో విధుల్లో చేరడానికి వచ్చిన పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్ బాక్స్లు అందజేషారు. తమను గుర్తించి ఉగాది పండుగకు స్వీట్లు పంపిణి చేపించిన ఎమ్మెల్సీ ఎల్ రమణకు పారిశుద్ధ్య కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

## జి ఐ షెడ్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సత్యం

**- కొండగట్టు పంచాంగం శ్రావణంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో దేవాలయ నిధులు 35 లక్షల నిధులు వ్యయయుతో జి ఐ షెడ్డు నిర్మాణం పనులకు ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. అనంతరం ఆలయంలో పంచాంగం శ్రావణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సిఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 31 మార్చి 2025




# రాష్ట్రపతి పదవి చేపట్టిన గొప్ప విద్యావేత్త రాధాకృష్ణన్

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపట్టిన గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహన్ని ఆదివారం ఎమ్మెల్యే విజయ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశంలో అనేక యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్‌గా పని చేసి స్వాతంత్ర్యం అనంతరం అనేక విద్యా సంస్కరణలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అయన



పుట్టినరోజున దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారని అలాంటి మహానుభావుని విగ్రహాన్ని పెద్దపల్లిలో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులందరు ఐక్యంగా పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని చేయడం ఆహ్వానించదగిన విషయమని కితాబునిచ్చారు. అలాగే సామజిక సేవలో భాగంగా అయ్యప్ప చౌరస్తాలో పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ ఆధ్వర్యంలో మానస గంగోత్రి వాటర్ ప్లాంట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణగౌడ్, మండల విద్యాధికారి సురేందర్ కుమార్, డిసిఈబి సెక్రటరీ హనుమంతు, మూల రాంరెడ్డి, చాట్ల ఆగయ్య, కార్యవర్గ సభ్యులు కేతిపెల్లి మహేందర్ రెడ్డి, తాండవరం రామస్వామి, కర్రె ప్రవీణ్, ఆలుగం కనకయ్య, కట్కూరి కిషన్ రెడ్డి, సంధి సంపత్ రెడ్డి, కర్నె రాజు, మెతుకు తిరుపతి, మునగంటి ఫణిందర్, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు ఆత్మీయ సామరస్యానికి ప్రతీక

## - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మజీద్ ఆవరణలో ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని తెలిపారు. ఇఫ్తార్ విందులు ఆత్మీయ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, రంజాన్ పవిత్ర మాసం సమాజంలో ఒకరినొకరు గౌరవించుకునే స్ఫూర్తిని సహనం సహాయ సహకారాలను



పెంపొందించే గొప్ప సమయము అని పేర్కొన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఇఫ్తార్ విందుల వంటి కార్యక్రమాలు సామాజిక సమైక్యతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్న పిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొంది ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పుప్పాల నాగార్జున రావు, కదురు సతీష్,గోనే శ్యామ్, ముద్దసాని రాజయ్య, జక్కేరవీందర్, అడిగొప్పల మోహన్, జెట్టి దేవన్న, మాదాసు చందు, నిదానపురం దేవయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిద్దాం...

## - ఘనంగా మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో ఉగాది వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వారసత్వంగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిద్దామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. శ్రీ విశ్వావాసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మున్నూరుకాపు సంఘం ఆద్వర్యంలో పెద్దపల్లి జండా చౌరస్థాలో ఆదివారం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ రమణా రావు ప్రారంభించి ఉగాది పచ్చడి చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ



చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలుగు నామ నూతన సంవత్సరం ఉగాదితోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఉగాది విశిష్టతను ఈసందర్భంగా వివరించారు. సంస్కృతి పరిరక్షణ కోసం కార్యక్రమం ఏర్పాటు చేసిన మాజీ మున్సిపల్ ఛైర్మన్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య, సంఘం నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు అమిరిశెట్టి రామస్వామి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి, మాజీ జడ్పీటిసి బండారి రామ్మూర్తి, నూగిల్ల మల్లయ్య, తోట శంకర్, పూదరి మహేందర్, మాజీ కౌన్సిలర్లు, సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముస్లింలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్ష చేపట్టే నిరుపేద ముస్లిం కుటుంబాలకు పి ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 10 వార్డులో నిత్యావసర సరుకులను నిరుపేద ముస్లిం కుటుంబాలకు పిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెగడ రమేష్ యాదవ్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో నెలరోజుల పాటు ముస్లింలు కఠిన ఉపవాస దీక్ష చేపడతారని, రంజాన్ పవిత్ర పర్వదినం కోసం నిరుపేదలకు



ఇప్పటినుండి ప్రతి సంవత్సరం ఇలాగనే అందిస్తామని పండుగ సందర్భంగా అని కాకుండా ఎల్ల వేళల నిరుపేద కుటుంబాలకు పి.ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. పదో వార్డ్ మైనార్టీ నాయకులు పి.ఆర్ ఫౌండేషన్ వారిని ఆదర్శంగా నిలవాలని నిరుపేదలకు ఏదో విధంగా సాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫైన్, అన్వర్, రబ్బాని, రియాజ్, మున్వర్ పలువురు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామికి మకర తోరణం బహూకరణ

**సూర్య- సుల్తానాబాద్**



విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన సామల రాకేష్, మౌనిక దంపతులు సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ పెరిక గిద్దె హనుమాన్ ఆలయంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కి మకర తోరణాన్ని బహుకరించారు. ఆలయ అర్చకులు అభిలాష్ మంత్రోచ్చారణల మధ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మకర తోరణాన్ని స్వామివారికి అలంకరించారు. సీతారామచంద్ర స్వామికి మకర తోరణాన్ని బహూకరించిన రాకేష్ దంపతులకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆకుల రామేశ్వర రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పోచన్న, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన

# జాగ్రత్తలు, సలహాలు, సూచనలు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో ఎండాకాలంలో వచ్చే వడదెబ్బ వడగాలుల బారిన పడకుండా ఏప్రిల్, మే నెలలో ఎండ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంథని-3 పల్లె దవాఖాన వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏం.ఎల్.హెచ్ పి.కృప, ఏఎన్ఎంలు పి.లలిత, సునీత మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా ప్రయాణించాల్సి వస్తే ప్రొద్దున, సాయంత్రం బయటకు వెళ్లే ముందు తలకు రుమాలు, గొడుగు ఉపయోగించాలని, నీళ్లు వెంట ఉంచుకోవాలన్నారు. వేసవిలో ఓఆర్ఎస్ గాని, నిమ్మరసం,ఉప్పు,చక్కెర కలిపిన నీటిని తాగాలన్నారు. వడదెబ్బ తగిలిన వారు సొమ్మసిల్లి పోవడం, తలనొప్పి, జ్వరం,వేగంగా గుండె కొట్టుకోవడం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు డాక్టర్ సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కృప, లలిత, సునీత, మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర,కాయితి సమ్మయ్య,గుండా రాజు,ఆశాలు ప్రజలు పాల్గొన్నారు.

# ధీటి బాలరాజు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**సూర్య-గోదావరిఖని**



రామగుండం నియోజకవర్గంలో ఆదివారం ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ క్రమంలో పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీటి బాలరాజు ఆధ్వర్యంలో ప్రజలకు ఉగాది పచ్చడి, భక్షాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ ప్రజలు ఈ ఏడాది ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ తెలుగువారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొంకటి పోషం జ్ఞాపకార్థం ఖని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు వాహన పూజలు చేశారు. ఆలయాల్లో అర్చకులు పంచాంగా శ్రావాణాన్ని భక్తులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అర్చకులు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీ నాయకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ–3 డివిజన్ లోని ఓసీపీ–2 ప్రాజెక్ట్ లో డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఎలువక జగదీష్ ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కలవచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న మాట్ల (జంగం) కొమురమ్మ కుటుంబానికి సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కొమురమ్మ నివసించడానికి సరిగా ఇల్లు కూడా లేదు, భర్త మరణించగా తమ్ముడి సహకారంతో కూలీ పనిచేస్తూ జీవనం



కొనసాగిస్తుందన్నారు. వీరి కుటుంబ పరిస్థితిని మేకల మారుతి యాదవ్ కు వివరించగా తన మిత్రుడికి ఇట్టి విషయాన్ని తెలిపి పండుగ రోజున తోటి వారికి సేవ చేయాలనే ఆలోచనతో జగదీష్ ఆ కుటుంబానికి సహాయం చేయడం చాలా గొప్ప విషయమని, మానవ సేవ అనేది భగవంతుని సేవ తో సమానం కాబట్టి ప్రతి ఒక్కరు తమ పరిధిలో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు,అలాగే సింగరేణి యువ బలగం టీం కి, స్పందించి సహాయం చేసిన ఎలువక జగదీష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి, గొట్టెముక్కుల మల్లేష్ గౌడ్, అసం రాజు,బూడిద రాజేందర్, తంగళ్ళ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## విశ్వావసు నామ సంవత్సరంలో విజయాలు వరించాలి

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

శ్రీ విశ్వావసు నామనూతన తెలుగు సంవత్సరంలో ప్రజలం దరికి విజయాలే వరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. ఉగాది పర్వదినం సందర్భంగా మంథని పట్టణం లోని రాజగృహాలో హిందు, ముస్లిం, క్రైస్తవ సోదరులతో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దంపతులు షడ్రుచుల ఉగాది పచ్చడిని అందరికి అందజేశారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లా డుతూ ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కులాలు, మతాల ప్రజల కు కలిసిమెలసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో మంథని నియోజకవర్గం ప్రజల ందరికీ మంచే జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజక వర్గంలోని రైతులకు సరిపడా సాగునీరు అంది పంటలు సంవృద్ధిగా పండేలా భగవంతుడి సాకారం అందాలన్నారు. ఈ సందర్భంగా నియో జకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభా కాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



విశ్వావసు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ప్రజలు ఘనంగా ఉగాది పండుగ వేడుకలు జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని ప్రజలు తమ ఇళ్ళలో చక్కగా అలంకరింపజేసుకొని ఇంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడి, భక్షాలను చేసుకుని కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో కలిసి ఆరగించారు. సాయంత్రం పట్టణంలోని భవాని శంకర్ ఆలయంలో కన్యకా పరమేశ్వర ఆలయంలో వేద పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. హుజురాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు, డ్రైవర్లకు కండక్టర్లకు టిఐ – 2 సారయ్య ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ఒగ్గు కళాకారుడికి ఉగాది పురస్కారం

**సూర్య మంథని**



మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు కావటి భూమయ్య యాదవ్ కు ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా అఖిలభారత యాదవ మహాసభ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉగాది పురస్కారం అందించారు. ఒగ్గుకళాకారుడిగా విశిష్టసేవలు అందించినందుకు గాను సాంస్కృతిక కళ రంగంలో ఉగాది పురస్కారం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. కావటి భూమయ్యకు ఉగాది పురస్కారం రావడం పట్ల మంథని మండలంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## ఉగాది పండగ సందర్భంగా ఉచిత చీరల పంపిణీ చేసిన పోతరవేని క్రాంతి

**సూర్య మంథని**

తెలుగు నామ సంవత్సరం అయిన ఉగాది పండుగ ను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్, బోయిన్ పేట్ చెందిన పోతరవేని క్రాంతి కుమార్ తమ బోయిన్ పేట్ మహిళా మూర్తులను తమ ఇంటి ఆడబిడ్డలుగా భావించి దాదాపు 800 వందల చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ మా బోయిన్ పేట్ కి చెందిన నా ఆడబిడ్డలందరికి ఉగాది పండగ సందర్భంగా ఈ నూతన సంవత్సరం రోజు నుండి ప్రతి ఇంట్లో మంచి జరగాలని ఈరోజు చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉంది అని చెప్పారు.ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరూ క్రాంతి కుమార్ చేస్తున్న నిస్వార్థ సేవలకు గాను ఆశీర్వదించి అభినందించారు.

## వెజిటేబుల్స్ షాప్ ప్రారంభించిన తాజా మాజీ సర్పంచ్ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నా పూర్–నాగపల్లి శ్రీరాంసాగర్ కాలువ ప్రాంతంలో ఆదివారం వెజిటేబుల్ మార్కెట్‌ను రత్నాపూర్,నాగపల్లి తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,కొండవేన ఓదేలు, ఆర్.ఎం.పి ల మండల శాఖ అధ్యక్షుడు డా.బొద్దుల జగన్ నేత,తాజా మాజీ వార్డు సభ్యులు బొంగరాల రవి ప్రారంభించారు. రామగిరి మండల వార్త రిపోర్టర్ నెరెళ్ల.ప్రదీప్ ఆధ్వర్యంలో వెజిటేబుల్ మార్కెట్ ను ఏర్పాటు చేశారు. తక్కువ ధరలతో నాణ్యమైన వెజిటేబుల్స్ అందిస్తామని ప్రదీప్ తెలిపారు.

## ఆదివరహ స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ క్షేత్రమైన ఆదివరాహస్వామి ని ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గారు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దపల్లి వాస్తవ్యులు వెన్నెల శ్రావ్య–దినేష్ లు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పుట్ట మధూకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడిపంటలతో, సుఖసంతోషాలతో, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ స్వామివారిని వేడుకున్నారని తెలియజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, ఎలబోయిన రామ్మూర్తి, సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహరాజ్ సేవలాల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలం బడి తండా గ్రామంలోని సేవాలాల్ మహరాజ్ మందిరము వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, గిరిజనులు వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచే ఆలయ పరిసరాలు కోళాహలంగా మారాయి. వేకువజామున పుజారులు జగదాంబ దేవికి, సేవలాల్ మహరాజ్ వారికి సుప్రభాత సేవా మేళతాళల మధ్య హారతి, అభిషేకము, హెూమం జరిపించారు. జగదాంబ దేవికి, సేవలాల్ మహ రాజ్ వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు జగదాంబ దేవి, సేవలాల్ మహరాజ్ ను దర్శించుకున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ సర్పంచ్ గుగులోత్ మాలిబాయి, భూక్య సరిత, మాజీ ఉప సర్పంచ్ మాలోత్ కోటిబాయి, నాయకులు గుగులోత్ గజన్ లాల్, మాలోత్ రాందాస్, నరేష్నయక్, భూమనాయక్, బానోత్ లింబీ, గుగులోత్ భూపతి, పూజారులు, ఆలయ కమిటీ సభ్యులతో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉగాది పర్వదినం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఉగాది పండుగ సంద ర్భంగా ప్రతి ఇంట్లో ఉగాది పచ్చడిని చేసి సేవించారు. గోమాతలకు ప్రత్యేక పూజలు చేశారు.ధర్మారంలో గ్రామస్తులు డప్పు చప్పులతో మార్కండేయ ఆలయం నుండి స్వామివార్లను హనుమాన్ ఆలయానికి తీసుకువచ్చి వేద పండితుడు మణి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం పంచాంగ శ్రవణం వినిపించి పచ్చడిని పంపిణీ చేశా రు. అలాగే మండలంలోని కనగర్తిలో హరిశర్మ పంచాంగ శ్రవణం వినిపించారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం ధర్మారంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5 లక్షల నిధులు మంజూరు కాగా ఆదివారం సీసీ రోడ్డు పనులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రొడ్డవేని గోపి భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రామాల అభివృద్ధి బీజేపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.మోడీ నాయకత్వంలో దేశం పురోగమిస్తు ందన్నారు.ప్రజలంతా బీజేపిని కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.నిధుల మంజూ రుకు కృషి చేసిన కేంద్ర సహాయ మంత్రి,ఎంపీ బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ, మార్కెట్ డైరెక్టర్ వెంకన్న,ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు జయశ్రీ,,నాయకులు దేవరాజు యాదవ్, తిరుపతి, గంగయ్య,అభిషేక్,విజయ్,మనోజ్,సాయి నాయకులుపాల్గొన్నారు.

## పద్మనాయక యువజన సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య,రాయికల్**



మండలం లోని అల్లిపూర్ పద్మనాయక యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షులు గా బొజ్జ శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి గా కొండపలుకుల రాజు రావు, ఉపాధ్యక్షులుగా కట్ట రవీందర్ రావు,సంయుక్త కార్యదర్శి మిట్టపల్లి అజిత్ రావు,కోశాధికారి ద్యావనపల్లి వేణు రావు,ప్రచారకార్యదర్శి, పునుగోటి గంగారావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

**- నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**- బెజ్జంకిలో అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాల మంజూరు**

**సూర్య - మానకొండూర్**

మానకొండూరు మండల వ్యాప్తంగా తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంగా ఉగాదిని పర్వదినాన్ని పురస్కరించుకొని మానకొండూరు మండలం కొండపల్కల గ్రామం లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకలలో మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు నమలికొండ రఘురామాచార్యులు రాశి ఫలాలను చదివి వినిపించిన పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. అర్చకులు ఎమ్మెల్యే సత్యనారాయణ కు ఉగాది పచ్చడను అందించి తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ కొత్త చిగుళ్ళు, కోయిల పాటలు, షడ్రుచులతో స్వాగతం చెప్పే తెలుగువారి నూతన సంవత్సరం ఈ ఏడాది శ్రీ



విశ్వావసు నామ సంవత్సరంగా మన ముందుకు వచ్చిందన్నారు. రైతులు, కర్షకులు, ప్రజలు ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.కొండపల్కల గ్రామంలో సుమారు కోటి రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో బెజ్జంకిలో అగ్రికల్చర్ బీఎస్సీ పాఠశాల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.వ్యవసాయ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తానని ఆయన చెప్పారు. వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిన సీఎంకు, ఇందుకు సహకరించిన మంత్రులకు ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యువ వికాస పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ పథకం కింద అర్హులైన వారు దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ఈ వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయుడు ఎస్ఎల్ గౌడ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, మహిళా అధ్యక్షురాలు దూలం దేవేంద్ర,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మడుపు ప్రేమ కుమార్, మాడ తిరుపతి రెడ్డి, కొంద్ర సురేష్, తోట శ్రీనివాస్, మీసా సత్యనారాయణ,శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# కుల గణన కోసం హుజురాబాద్‌లో రిలే దీక్షలు

**- బిసి ఆజాది ఫెడరేషన్**

**సూర్య, హుజురాబాద్**

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ బిసి బిల్ ను పార్లమెంట్ లో ఆమోదించి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఏప్రిల్ 1వ తేది నుంచి హుజురాబాద్ లో బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట రిలే దీక్షల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నుముకగా ఉండి ఉత్పత్తి, శ్రామికవర్గాలుగా ఈ దేశాన్ని నడిపిస్తున్న బిసి వర్గాలు నేటికి వెనుకబడిన వర్గాలుగానే మిగిలి ఉన్నారని అన్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో నష్టపోతున్నారని, జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న బిసిలకు అన్ని హక్కులు



హరించబడుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు బిసి లు బానిసలుగా మార్చబడ్డారని, విముక్తి చేయడానికి దేశవ్యాప్త స్వతంత్ర పోరాటాన్ని చేయాల్సిన పరిస్థితులు ఎదురైనాయని, బిసి ల విముక్తి కోసం బిసి ఆజాది పోరాటం చేస్తున్నామని అన్నారు. 1931 వరకు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన లెక్కలు కులాల వారిగా లెక్కలు చేసి హక్కులను పంచిందని, కానీ స్వతంత్ర భారతదేశంలో బిసి ల హక్కులు హరించబడి ఉన్నాయని, బిసి లకు హక్కులు కావాలంటే మొదట లెక్కలు కావాలని, లెక్కలు లేని సాకు వల్ల కోర్టులు బిసి ల హక్కులకు అడ్డుపడుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కానీ ప్రభుత్వం తమ కుర్చీలు కాపాడుకోవడానికి బిసిలను మోసం చేస్తుందని అన్నారు. బిసి ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ నేత దేశవ్యాప్త ఉద్యమంతో కులగణన సాధించేందుకు గత 15 రోజులుగా ఢిల్లీలో అన్ని రాజకీయాల పార్టీల కార్యాలయాల్లో నాయకులను, పార్లమెంటు సభ్యులను కలుస్తూ కుల గణన కోసం ఒప్పిస్తున్నారని, ఏప్రిల్ ఒకటి వరకు స్పష్టత ఇవ్వని పక్షంలో ఆమరణ దీక్షకు దిగుతామని ప్రకటించారని, ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల ప్రాణాలకు తెగించి బిసిల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ నేతకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త పోరాటాన్ని చేయబోతున్నామని, ఏప్రిల్ ఒకటి నుంచి హుజురాబాద్ లో నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాజు, జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణ రావు, గాజవెల్లి మనోహర్, ఇప్పకాయల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**ఐ వి హై లో అట్టహాసంగా జరిగిన**

# ఆన్ వెల్ ఫియస్టా, స్నాతకోత్సవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ సీతారాంపూర్‌లోని ఐ వి హై పాఠశాలలో ఆన్ వెల్ ఫియస్టా, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అంబరాన్నంటాయి. చైర్మన్ పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, కో చైర్మన్ శ్రీ దాసరి శ్రీపాల్ రెడ్డి,ప్రిన్సిపల్ కోల మాలతి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండే విద్యా ర్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహకాలను అందించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా, ఆదర్శంగా నిలిపేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రులు కూడా తమ కృషిని అందించాలని వారు పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు తరగతుల వారీగా అనేక సాంస్కృతిక కార్యక్ర మాలను ప్రదర్శించారు. సీనియర్ కేజీ విద్యా ర్థులు ఫస్ట్ క్లాస్‌లో అడుగు పెడుతున్న తరుణం లో వారికి ప్రశంసా పత్రాలు (మెడల్స్) అందజే యడం అందజేశారు.పలు ప్రతిభా పాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేసి భవి ష్యత్తులో మరిన్ని విజయాలను వారు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ విధంగా జరిగిన కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు తదిత రులు భారీ ఎత్తున పాల్గొనడంతో పాఠశాల ఆవరణం అంతా పండుగ వాతావరణం నెలకొంది.



## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

విశ్వావసు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆది వారం హుజురాబాద్ పట్టణంలో ప్రజలు ఘనంగా ఉగాది పండుగ వేడు కలు జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని ప్రజలు తమ ఇళ్ళలో చక్కగా అలంకరింపజేసుకొని ఇంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడి, భక్షాలను చేసుకుని కుటుంబ సభ్యులతో,బంధుమిత్రులతో కలిసి ఆరగించారు. సాయంత్రం పట్టణంలోని భవాని శంకర్ ఆలయంలో కన్యకా పరమేశ్వర ఆలయంలో వేద పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు.

## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

**- శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు.సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూజలు నిర్వహించిన అనంతరం వేద బ్రాహ్మణుడు రామకృష్ణాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు వారి వారి గోత్ర నామాలతో పంచాంగం చెప్పించుకున్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఆదర్శనగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



ఆదర్శనగర్ కాలనీ వాసులు సోదరీ సోదరీమణులు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ నగర్ జెండా చౌరస్తాలో 200 భక్షాలు,ఉగాది పచ్చడి,అక్కడి కాలనీ వాసులకు,చౌరస్తాలోని వాహనదారులకు 300 మందికి పంపిణీ చేశారు. గత పది సంవత్సరాల నుండి ప్రతి ఉగాది పండగకు ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదర్శనగర్ అభివృద్ధి కమిటీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి కాసర్ల ప్రభాకర్ మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి, అంజన్ కుమార్, గంగాధర్, అరుణ్, శివ పాల్గొన్నారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సబ్బండ వర్గాలు సుఖ సంతోషాలతో ఉండాలి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సబ్బండ వర్ణాల ప్రజలు అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలతో తుల తూగాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆకాంక్షించారు.ఉగాది పర్వదినం పురస్కరించుకుని మండల కేంద్రం లోని జ్ఞాన సరస్వతి అమ్మవారిని మేడిపల్లి సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అమ్మవారి సేవాదళ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

**సూర్య, వీణవంక**



ఉగాది పండుగ అంటే.. షడ్రుచుల పచ్చడి, పసందైన భక్ష్యాలే మనందరికీ గుర్తుకొస్తాయి. గుమ్మానికి మామిడాకుల తోరణాలు కట్టి.. ఇంట్లో పూజలు, పునస్కారాలు నిర్వహిస్తారు. వీణవంక మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఇళ్లల్లో పిండి వంటలు, షడ్రుచుల ఉగాది పచ్చళ్ళు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మండలంలోని రైతులు ఉగాదిని పురస్కరిచుకుని పశువులను పూజించి, పంట చేలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అరకలతో తొలి దుక్కులు దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు. అనంతరం ఉగాది పచ్చడని సేవించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని దేవాలయంలో పూజారులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.

## తుమ్మనపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ప్రజలు ఆదివారం భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాలను జరుపుకున్నారు. బోనాల సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలను తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను, గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి...

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎం.బి గార్డెన్స్ లో పెద్దపల్లి ప్రాంత సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అధికారిక ఇఫ్తార్ విందు లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు తెలంగాణ రాష్ట్ర పెద్దపల్లి నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, ఆర్. ఐ లు, మైనారిటీ మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



# హిందూ వాహిని ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ పట్టణంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో ప్రతి సంవత్సరం చేసిన విధంగా హిందూ వాహిని జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి బూరెల వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది .ప్రముఖ న్యాయవాది హిందూ వాహిని జిల్లా సంయోజక్ బెజ్జంకి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హిందూ వాహిని రాష్ట్ర బాధ్యులు రుద్రోజు శ్రీనివాస్, కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి వచ్చారు .ఈ కార్యక్రమంలో బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హిందూ వాహిని ఆధ్వర్యంలో




ఉగాది పచ్చడి బూరెల వితరణ కార్యక్రమం వందలాది మందికి చేస్తున్నాము అదేవిధంగా 15 సంవత్సరాల నుండి మేము చేస్తున్నటువంటి కార్యక్రమాన్ని ఆదరిస్తున్న ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్క జీవితంలో సంతోషము నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అదేవిధంగా మంకమ్మ తోటలో కూడా బెజ్జంకి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి బూరెలు వితరణ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో వందలాదిగా డివిజన్ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పెందోట రాజు ,నాగరాజు,జూపల్లి ధీరజ్ ,కొమురెల్లి శివకృష్ణ ,ఈసంపల్లి హేమంత్ , గాలిపల్లి సాయి పవన్,నల్లి సందీప్ ,రాకేష్ రెడ్డి ,రమాకాంత్ ,రుత్విక్ ,వేణు కుమార్ ,బబ్లు ,సన్నీ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వర్ధంతి సందర్భంగా ఫాతేహ ఖానీ.. ప్రార్థనలు

**సూర్య కరీంనగర్ టౌన్**



29వ రంజాన్ మాసం పురస్కరించుకుని అఖిల భారత ఎంఐఎం మాజీ అధ్యక్షుడు, హైదరాబాద్ మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 17వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కరీంనగర్ దారుస్సలాంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఫాతేహ్ ఖానీ, ప్రత్యేక దుఆ ప్రార్థనల కార్యక్రమం జరిగింది. హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఖతం ఖురాన్ చదవగా, మౌలాన ఖయ్యూం జియాయి దుఆ చేశారు. సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ సేవలు చిరస్థాయిగా చిరస్మరణీయంగా నిలిచి పోతాయని, ఆయనను స్వర్గం ప్రసాదించాలని అల్లాహ్ ను వేడుకున్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీల కుటుంబీకుల ఆరోగ్యం కోసం, ఎంఐఎం పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించి అభివృద్ధి చెందాలని, అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వం దేశ వ్యాప్తంగా వర్ధిల్లాలని, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, నాయకులు అలిబాబా, సాజిద్, అన్వర్ ఖాన్, బాస్, పార్టీ డివిజన్ స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్,సేవా భారతి కరీంనగర్ పట్టణం సీతారాంపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆరేపల్లి ఉప బస్తి లో శ్రీ రాజరాజేశ్వర కాలనీలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా బస్తీలో పంచాంగ శ్రవణం , కాషాయ ధ్వజాలు , ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో బస్తీ పెద్దమనిషి కోట బుజ్జన్న, విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దవులూరి మురళీధర్ జీ,నగర వ్యవస్థ ప్రముఖ్, పాదం రమేష్ జీ , నగర సేవా ప్రముఖ్, మీయపురం రామకృష్ణ జీ, మండల తిన్ సేవ ప్రముఖ్, గుర్రం వెంకటేష్ జీ, మండల తిన్ శరీరక్ ప్రముఖ్, అది సందీప్ జీ, బారి జితేందర్ జీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది సంబరాలు


**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ మేము సైతం యువసేన ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే అనాధ వృద్ధులతో అనాధ పిల్లలతో నిరుపేద పూరి గుడిసెలో నివసించే వారితో ప్రతి పండగ సెలబ్రేషన్స్ జరుపుకుంటాము. అలాగే ఈ సంవత్సరం కూడా కూలీ పని చేసుకుని కార్మికుల కుటుంబాల మధ్యలో ఉగాది సంబరాలు చేసుకోవడం జరిగింది. ఇంట్లో అయితే ఎలాగా పండుగ చేసుకుంటాము అదేవిధంగా వారందరికీ అన్ని ఇచ్చి ఇందులో మహిళలకు పిల్లలకు పచ్చడి భక్షాలు పులిహోర కొత్త సంవత్సరం దాని సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంవత్సరం అందరూ ఆరోగ్యంగా ఉండాలి ఆ భగవంతుని కోరుకుంటూ ఈ ఉగాది సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చకిరం స్వప్న శ్రీను హనురూప్ కళ్యాణి మాధవి అనంతరాములు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణులతో కలిసి మన్ కీ బాత్ వీక్షించిన పార్లమెంట్ కన్వీనర్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణం 39వ డివిజన్ విద్యానగర్ లో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి మన్ కి బాత్ ని వీక్షించారు. ఈ ప్రోగ్రాం అనంతరం ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది శ్రోతలు మన్ కి బాత్ కి సహచరులుగా మారారన్నారు. ముఖ్యంగా దేశం నలుమూలల నుంచి సేకరించిన సమాచారంతో , ఆదర్శమైన అంశాలు ,విజయాల ను ఆకాశవాణి ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ప్రధాని మోదీ చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ప్రతి నెలలో చివరి ఆదివారం రోజున సానుకూల సమాచారం కోసం దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారనేది మన్ కీ బాత్ రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు.న్యాత ప్రవీణ్. ప్రదీప్ తో పాటుగా ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ లో గల్లంతు అయిన చిన్నారి మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లొంక కేసారం శ్రీరాంసాగర్ కాలువలో కొట్టుకు పోయిన చిన్నారి దాస్ గెల్వి(02) మృతి చెందింది. ఒరిస్సా రాష్ట్రం అంగుల్ జిల్లాకు చెందిన దాస్ సాగర్ తన కుటుంబంతో గత ఏడు నెలల క్రితం కలవచర్ల కు వచ్చి ఎస్ బికే బ్రిక్ ఇండస్ట్రీలో పని చేస్తున్నారు. దాస్ సాగర్ కి ముగ్గురు పిల్లలు. శనివారం మధ్యాహ్నం సమయంలో తల్లిదండ్రులు ఇద్దరు ఇటుకల బట్టి నందు పనిచేస్తుండగా పక్కన ఉన్నటువంటి ఎస్సారెస్పీ కెనాల్ రోడ్డుపైన ఆడుకుంటూ దాస్ సాగర్ యొక్క చిన్న కుమార్తె దాస్ గెల్వి(2) ప్రమాదవశాత్తు కెనాల్ లో పడిపోయిన విషయం విదితమే. ఎస్ఐ పెట్టం చంద్రకుమార్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సారెస్పీ కెనాల్ నిండుగా ప్రవహించడంతో చిన్నారి ఆచూకీ లభించలేదు. ఎస్సై చంద్రకుమార్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి గుండారం చెరువు నుండి వచ్చుచున్నటువంటి నీటిని ఆపివేయించారు. కెనాల్ లో కొట్టుకుపోయిన పాప మృతదేహం పడిన ప్రదేశం నుంచి సుమారు 700 మీటర్ల దూరంలో లభ్యమైనట్లు ఎస్ఐ పెట్టం చంద్రకుమార్ తెలిపారు.

# బేగంపేటలో శతాధిక వృద్ధురాలు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు సందేల కనకమ్మ(100) శనివారం రాత్రి మృతి చెందారు. వృద్ధాప్యంలో తన పని తాను చేసుకుంటూ దృష్టి, వినికిడి లోపం లేకుండా అందరిని పలకరిస్తూ సందేల కనకమ్మ ఉండేది. ఇటీవల అనారోగ్యానికి గురికా వడంతో మృతి చెందింది. సందేల కనకమ్మ కు ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు కలరు. మూడు తరాల పిల్లల్ని చూసిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం దహన సంస్కారాలు నిర్వహించారు.




# ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి చేసిన కొత్త జయపాల్ రెడ్డి

**సూర్య గంగాధర**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద కుటుంబంలకు మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఒక నెలకు సరిపడే నిత్యావుసర సరుకులను ఆదివారం పంపిణి చేశారు. గంగాధర మండల మంగపేట గ్రామంలో 50 మంది ముస్లిం సోదరీలకు మిత్రమండలి సభ్యుల ద్వారా జయపాలన్న అందజేశారు. కాగా ఇటీవల ఇదే గ్రామంలో మజీద్ కు అడగ్గానే 30 వేలు విలువగల మైక్ సెట్ అందించారు. పేద ముస్లింలను ఆదుకోవడం, ముస్లిం లకు అండగా నిలువడం పై ఆనందం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో జయపాలన్న మిత్రమండలి సభ్యులు మాజీ సర్పంచ్ లు కంకణాల విజేందర్ రెడ్డి, మేచినేని నవీన్ రావు, పొన్నం పర్శరాములు, గుర్రం రాజిరెడ్డి, పెంచాల మల్లేశం, రాసురి సంజీవ్, వైద భరత్,బైరీ ఇమామ్, గంగారెడ్డి,లింగాల లింగయ్య,నల్ల హన్మతు,నర్సింహా రెడ్డి, శేఖర్ మరియు మంగపేట మజీద్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ సయెద్ ఇమామ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ కసీం,సెక్రటరీ సయెద్ హుస్సేన్, వైస్ సెక్రటరీ సయెద్ కరీం,ట్రెజరర్ సయెద్ బడ కరీం పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఘనంగా ఉగాది వేడుకలు జరిగాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద సుఖ సంతోషాలతో ఉగాది వేడుకలను జరుపుకున్నారు.

# బేతిగల్‌లో జాతర పాట విడుదల

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో ఇటీవల జరిగిన భూలక్ష్మి - మహలక్ష్మి, పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవాలు విజయవంతంగా పూర్తి కాగా బేతిగల్ గ్రామ ప్రజల సహకారంతో గ్రామానికి చెందిన అమ్మ ప్రొడక్షన్స్ దర్శకుడు జివిఎస్ గౌతంకృష్ణ తన స్వగ్రామంలో చేసిన బొడ్రాయి పండగ ఆధారంగా బేతిగల్ జాతర అనే పాటకు దర్శకత్వం అందించారు. బేతిగల్ శివాలయంలో ఉగాది పండుగ సందర్భంగా చొప్పరి తిరుపతి పాటను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గ్రామానికి చెందిన దర్శకుడు



జివిఎస్ గౌతంకృష్ణ తన దర్శకత్వంలో గ్రామాలలో జరిగిన పండగను ఒక్క పాటలో అందరికి చూపించటం అభిమానియం అన్నారు. భూలక్ష్మి - మహలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ అంటూ.... ఆడబిడ్డలు అందరూ ఒక్కటి అయ్యే వేలారా.... బేతిగల్ జాతర అందరిని ఆకట్టుకుంది. పాట రచయిత కిశోర్ దైవాలకు పత్యేక ధన్యవాదాలు తెలిపారు. మ్యూజిక్ సింగర్, సచిత్ సాయి కొమ్మెర కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాటకి కెమెరా రాకేష్ గొట్టే, కార్తీక్ ముక్క, డ్రోన్ సాయి కిరణ్ లు పని చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ అయ్యగారు, నరసింహ చార్యులు, వేణు అయ్యగారు, నవీన్ శర్మ, మాజీ సర్పంచులు మోరే సారయ్య, సంపత్ రావు, మాజీ ఉప సర్పంచ్ చొప్పరి తిరుపతి, నాయకులు మసాడి శ్రీధర్ రావు, చొప్పరి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ పడిదల పాపారావు, కారోబార్ మహేష్ తదితరులు ఉన్నారు.

## ఉగాది పచ్చడి ,బూరెల వితరణ

**సూర్య కొత్తపల్లి**



ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంకమ్మ తోట 36 డివిజన్లో ఉగాది పచ్చడ బూరెల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది రోజున చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి న్యాయవాది ఓం ప్రసాద్ కొమురెల్లి శివకృష్ణ సంజీవ్ , ,మృత్యుంజయ్ ,ఈసంపల్లి హేమంత్ ,గాలిపల్లి సాయి పవన్ ,రాకేష్ రెడ్డి ,,మర్రి రాజేష్ ,వేణు కుమార్ ,రమాకాంత్ ,నల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కమిషన్ ను ఏర్పాటు చేయాలి

**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టు కమిషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఒక ప్రకటనలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చాలామంది జర్నలిస్టులు చాలా సమస్యలతో సతమతమవుతున్నారని జర్నలిస్టు కమిషన్ ఏర్పాటు చేసినట్లు అయితే సమస్యల పరిష్కారానికి పరిష్కారం దొరుకుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే రైల్వే పాసులు అమలు కావడం లేదు అని తక్షణమే కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి రైల్వే పాసులను జారీ చేయాలని కోరారు. జర్నలిస్టులపై నిరంతరం అనేక దాడులు జరుగుతున్నాయని వీటిపై ఒక అధ్యయనం చేయాలి అంటే కమిషన్ అవసరమని తక్షణమే జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉగాది పండుగ వేడుకలు శాస్త్రోత్కంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం జరిపారు. నూతన విశ్వావసు సంవత్సరంలో జరిగే విషయాలను మంచి, చెడులను వివరించారు. ఈ సందర్భంగా పలువురికి ఆదాయ, వ్యాయాలను, రాజ పూజితాలను, జాతకాలను చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుపతి, మండల అధ్యక్షులు కిరణ్, సొల్లు బాబు, కొలిపాక శంకర్, రామ్ శంకర్ గౌడ్, మిడిదొడ్డి రాజు, మార్కెట్ డైరెక్టర్ బండారి సదానందం, గంట కిరణ్ రెడ్డి, మిడిదొడ్డి శ్రీనివాస్, చందమల్ల బాబు, వేముల పుష్పలత, సొల్లు సునీత తదితరులు పాల్గొన్నారు.



## దాహార్తిని తీర్చే చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**- మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు**

**సూర్య,చొప్పదండి**



వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమని మున్సిపల్ కమిషనర్ కె. నాగ రాజు అన్నారు. ఆదివారం చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పట్టణానికి చెందిన ఎస్బిఐ బ్యాంక్ క్లర్క్ పిట్టల అనూష తన తండ్రి లచ్చయ్య, నానమ్మ తాత వెంకటయ్య -లక్ష్మి ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర గ్రామాల నుండి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహర్తిని తీర్చదానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంత గానో ఉపయోగపడతాయని అన్నారు.వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల పిట్టల అనూష ని అభినందించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఎస్బిఐ బ్యాంక్ క్లర్క్ కల్పన, అనుష కుటుంబ సభ్యులు రాజలక్ష్మి, మధు, రాజు, నాగరాజు, కొలిమికుంట మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దెల్లి శ్రీను,ప్రజలు ఉన్నారు.

## పలు ఆలయాలలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు ఆలయాల లో ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుర్తి గ్రామంలో హనుమాన్ జాతర, పెగ్గెర్ల లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర, సిరికొండ గ్రామంలో జింక మల్లన్న స్వామి జాతర లో పూజలు నిర్వహించిన ఆనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలకు శ్రీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ నూతన సంవత్సరంల్ పుష్కలంగా కురిసి సమృద్ధిగా పాడిపంటలు పండాలని, రైతులు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. సిరికొండ మల్లన్న స్వామి జాతరలో ఒగ్గు కళాకారుల డోలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా జాతర మహెూత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.ఈ జాతరలో భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉగాది పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

ఉగాది పండుగ పురస్కరించుకొని మంథని నియోజకవర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు, అభిషేకాలను ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఎడ్లకు పూజలు నిర్వహించి, వ్యవసాయ క్షేత్రంలో సాగుబాటు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.





## కవి, రచయిత పుల్లాచారికి ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, నాటక రచయిత, నంది అవార్డు గ్రహీత రావుల పుల్లాచారిని ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పలువురు పుర ప్రముఖులు సన్మానించారు. ఇటీవల ప్రపంచ నాటక దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో పుల్లాచారిని ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. హుజురాబాద్ పేరు, ప్రఖ్యాతులు రాష్ట్రవ్యాప్తంగా నిలిచే విధంగా చేసిన పుల్లాచారి ని కొనియాడారు. నాటక రంగానికి సేవ చేస్తున్న ఆయనకు మరిన్ని అవార్డులు, సత్కారాలు లభించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, భీమగోని సురేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం, కళాకారుడు బండ కిషన్, ప్రభాకర్, కొలిపాక సారయ్య, రామ్ శంకర్ గౌడ్, శివ దయాల్ సింగ్, సాదుల రవీందర్, న్యాయవాది కొత్తూరి రమేష్, డాక్టర్ శేఖర్, రవి, సారయ్య, మల్లయ్య, డిష్ రమేష్, రమణాచారి, సాంబశివరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో మండపానికి భూమి పూజ

**సూర్య - మానకొండూర్ :**



మండలంలోని లలితాపూర్ గ్రామంలో కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల ద్వారా మల్లికార్జున స్వామి దేవాలయం మండపంతోపాటు సిసి ఫ్లోరింగ్ కు బిజెపి మండల అధ్యక్షులు కందిరాజి రెడ్డి,మాజీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.అనంతరం మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితాపూర్ గ్రామానికి ఎంపీ లాండ్స్ 5 లక్షలు మంజూరు చేసినందుకు బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు వెల్మరెడ్డి రాజేందర్ రెడ్డి, పోలింగ్ బూత్ అధ్యక్షులు దాడి శ్రావణ్,మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మర్రి లచ్చయ్య, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కాల్వ సాయికుమార్, బిజెపి నాయకులు మార్క సంపత్, నల్లంగి గట్టయ్య, మారం రవి, కోరు కంటి ప్రవీణ్, నాగరాజు, ప్రవీణ్, కొమ్మగల్ల సురేష్ బాబు పాల్గొన్నారు.

## జెనరిక్ మెడికల్ షాప్ ప్రారంభించిన నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీ పన్నూర్ క్రాస్ రోడ్డు లో ఆదివారం జెనరిక్ మెడికల్ షాప్ ను స్థానిక నాయకులు ప్రారంభించారు. రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ ఆధ్వర్యంలో ఈ జెనరిక్ మెడికల్ షాప్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్, రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, నాగేపల్లి మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, నాయకులు కాపురబోయిన భాస్కర్, గౌతం శంకరయ్య, మారగొని కరుణకుమార స్వామి, దుబ్బాక సత్య రెడ్డి, దామెర శ్రీనివాస్, దేవ శ్రీనివాస్, బురుగు రాజు గౌడ్, బొంగరాల రవి, రొడ్డ శ్రీనివాస్, అసం తిరుపతి, వేగోళపు మల్లయ్య, వేగోళపు కిష్ట స్వామి, వేగోళపు రవి, తదితరులు పాల్గొన్నారు.

## లెక్చరర్ గా ఎంపికైన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**సూర్య,రాయికల్**

మండలంలోని కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన సిరిపురం మల్లేశం అనే ఉపాధ్యాయుడు లెక్చరర్ గా పదోన్నతి పొందడం పట్ల ఆయనను ఘనంగా సన్మానించారు.మల్లేశం ఉపాధ్యాయుడిగా,లెక్చరర్ గా గ్రామం నుండి ఎంపిక కావడం అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం అధ్యక్షులు పారిపెల్లి నారాయణ,మాజీ ఎంపీటీసీ ఉడత రవీందర్,మాజీ సర్పంచ్ ఉడుత నందయ్య, బుచ్చన్న, సత్యనారాయణ, రాము,రవీందర్,గాజెంగి రాజేశం, రాయలింగం, శ్రీనివాస్ ,మురళీ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఐకమత్యంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఐకమత్యం తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావా వసంత సురేష్ అన్నారు.జగిత్యాల పట్టణములో ఆదివారం మున్నూరు కాపు వర్తక సంఘం అధ్యక్షుడు ధీటి అంజయ్య పటేల్ ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది పండుగ సంబరాలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఉగాది పచ్చడి,బూరెలు కులస్తులకు పంపిణీ చేశారు.అనంతరం వసంత మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటే దేశం బాగుంటుందని, వ్యవసాయమే కులవృత్తి గల మున్నూరు కాపులకు,జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనరల్ హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ శ్రీరామ నవమి పండుగను మున్నూరు కాపుల శుభ దినోత్సవంగా జరుపు కోవాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపుల నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఏప్రిల్ 3 న జరిగే మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో కల్యాణ మండపం అధ్యక్షుడు బందారి రాజ్ కుమార్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కందుకూరి రవి బాబు, వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి జంగిలి రవి పటేల్,జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షుడు వంగల రమేష్,బి.జే.పి. పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగా ధర్,చిట్ల రమణ, శీలం ప్రవీణ్,పుప్పాల రాజేష్, ములాసపు రాజన్న,గంగిలి కృష్ణానంద రెడ్డి, పుప్పాల నర్సింగరావు,ఏనుగుల రాజేందర్,చిట్ల శ్రీనివాస్,కొలగాని సత్యం,మాసం రమేష్, జంగిలి అనిల్,తిరాందాస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు నిత్యవసర కిట్ల పంపిణీ...

## - సిద్దిపేట ఫౌండేషన్ చేయుత

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలో ఆదివారం సిద్దిపేట ఫౌండేష న్ వారు పేద ముస్లింలకు 100 నిత్యవసర కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి సిద్దిపేట ఫౌండేషన్ వారు పేద ముస్లిం ప్రజలకు కిట్ల పంపిణీ చేస్తున్నారని కిట్ల వలన పేద ముస్లింలకు ఎంతో మేలు జరుగుతుంద న్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదల మొఖంలో సంతోషం చూడాలని లక్ష్యంతో పేద కుటుంబాలకు ఆదుకుంటే ఎంతో పుణ్యం దొరుకుతదని తెలిపారు. అనంతరం గంభీ



రావుపేట ముస్లిం ప్రజల తరుపున సిద్దిపేట ఫౌండేషన్ చైర్మన్ సాదత్ నజీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జామే మస్జీద్ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పేద ప్రజలు నిత్య అవసర సరుకులు కొనలేని పరిస్థితుల్లో ఉంటే వారికీ రంజాన్ పండగ సమయంలో నిత్య అవసర సరుకుల సమస్యలు ఉండ కూడదని ఉద్దేశం తో సిద్దిపేట వారు గంభీరావుపేట మండల కేంద్ర పేద ముస్లింలకు తమ కిట్ల ద్వారా ప్రతి సంవత్సరం పంపిణీ చెయడం ఎంతో పుణ్య కార్యక్రమం అని సంతోష వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ వైస్ చెర్మన్ సయ్యద్ ఆసిఫ్ అలీ సాధత్ అస్లాం జబర్ సయ్యద్ నుశ్రాతు, వాసీమ్ ముస్తఫా షేజేబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 4న పిపిపి క్రికెట్ టోర్నమెంట్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో ఏప్రిల్ 4న పోలీస్,ప్రెస్,పొలిటికల్, క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్లు మేడగొని సాయి, అనావేలకొండయ్య ముఖ్య సలహాదారు జబ్బర్ ఖాన్ తెలిపారు. ఆదివారం ఆది వరాహ స్వామి ప్రాంగణంలో వారు మాట్లాడుతూ ఇందులో ఉమ్మడి కమాన్ పూర్‌లోని పొలిటికల్ అనగా కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్, వేర్వేరుగా టీములు రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు, అలాగే ఉమ్మడి కమాన్ పూర్ మండలంలోని పాత్రికేయ మిత్రుల జట్టు, కమాన్ పూర్ మండలంలోని పోలీసు జట్టు మొత్తం ఐదు జట్లు ఇందులో పాల్గొన డం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు, కమాన్ పూర్ ఎస్సైలు కొట్టే ప్రసాద్ మరియు రవళితో పాటు మండలంలోని వివిధ పార్టీల నాయకులు హాజరు కానున్నారు. ఏప్రిల్ మూడో తేదీ 6 గంటల లోపు తమ జట్ల పేర్లను ఆర్గనైజర్లకు అప్పగించాల్సి ఉంటుందని పేర్కొ న్నారు. మేడగొని సాయి సెల్ 9603171796 మరియు అనవేయన కొండయ్య నంబర్ 9441599122 సంప్రదించాలని కోరారు. విజేతలకు షీల్డ్ అలాగే రన్నర్ అప్ కు సైతం షీల్డ్ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జంగిపల్లి అనిల్, ఈర్ల అజయ్, బుర్ర సాయి, కల్వల రాకేష్, పొన్నం సూరి, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు పండ్లు అందజేసిన సువిన్ యాదవ్


**సూర్య, బోయినపల్లి**

రంజాన్ పండుగను పురస్కరించుకొని తడగొండ గ్రామంలోని మదీనా మజీద్ కమిటీ ముస్లిం సోదరులకు ఆదివారం రోజు పండ్లను అందజేసిన సువిన్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన పవిత్ర రంజాన్ మాసం విశిష్టతను కొనియాడారు. మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, గౌరవ అధ్యక్షులు హైమద్ హుస్సేన్,ముస్లిం సోదరులు ఉన్నారు.

# శ్రీ చెన్నకేశవ నాథ ఆలయంలో పంచాంగ శ్రవణం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ చెన్నకేశవ నాథ ఆలయం లో ఆదివారం ఆలయ అర్చకు లు సతీష్ శర్మ సమక్షంలో



అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని పండితులు మునుగోటి సత్యనారాయణ శర్మ, మునుగోటి సాయి సుధీర్ శర్మలు వినిపించారు.ఈ సందర్భంగా విశ్వా వసు నామ తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మనోహర్,తాజా మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,అల్లకొండ మహేష్,కన్నాక మహేందర్, మారంపెల్లి సాయికుమార్,గుడికోట ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీధర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహేందర్,సంయుక్త కార్యదర్శి సంకోజ అశోక్,నాయకులు మచ్చ నారాయణ, ఎలిగేటి అనిల్,శ్రీరాముల సత్యనారాయణ,బాపురపు నర్సయ్య, కదుకుంట్ల నరేష్,ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ గంగాధర్, నిరంజన్,రాకేష్ నాయక్, ఇమ్మడి విజయ్‌లతో పాటు గ్రామ పెద్దలు, నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

**సూర్య గంభీరావుపేట**

విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలు మండల వ్యాప్తంగా ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఇళ్లలో పూజలు చేసుకుని సమీపంలో ఉన్న ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చు కున్నారు. ఉగాది



పచ్చడిని తయారు చేసి ఇరుగు పొరుగు వారికి పంచారు. మండల కేంద్రం లోని అతి పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అర్చకులు వేణు గోపాల చారి స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయంలో గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ ఏడాది విశ్వా వసు నామ సంవత్సరంలో రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు అన్ని రంగాల వారు అభివృద్ధి పథంలో పయనించి విజయం సాధిస్తారని ఆయన పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లుగారి నర్సయ్య గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా మల్లన్న బోనాల మహోత్సవం

**సూర్య,రాయికల్**

ఒగ్గు డోలు చప్పుల మధ్య, ఢమరుక నాదాల నడుమ భక్తుల మల్లికార్జున స్వామి నామస్మరణ మధ్య రాయికల్



మండలంలోని మైతాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న బోనాల మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సంద ర్భంగా ఒగ్గు కళాకారుల నృత్యాలతో గ్రామంలోని పుర వీధుల గుండా బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామ శివారులోని మల్లన్న ఆల యంలో భక్తులు మల్లన్నకు బోనాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకు న్నాయి.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్న వితరణ చేపట్టారు.ఇట్టి కార్యక్రమానికి రాయికల్, మైతాపూర్ వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గంగ మల్లయ్య, శ్రీనివాస్, మహేష్, మల్లేష్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆది వరాహ స్వామి సన్నిధిలో ఉగాది ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని శ్రీ ఆది వరాహ స్వామి సన్నిధిలో ఆది వారం ఉగాది చాలా ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు



భారీ ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. నూతన వాహనదారులు మరియు వాహనాలను పూజలు చేస్తున్నారు. ఆది వరహా స్వామి సన్నిధిలో ఆలయ ఆచార్యులు కలకుంట్ల వరప్రసాద్ ఉగాది పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. కమాన్ పూర్ పిరమిడ్ వారు తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. భారీ ఎత్తున ప్రజలు భక్తులు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాదరావు మరియు ఎస్ఐలు కొట్టే ప్రసాదరావు, రవళి, ఏఎస్ఐ బాలాజీ లు భారీ ఎత్తున బందోబస్తు నిర్వహించారు. ఇందులో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, ఆర్ జి టు జి ఎం సుధాకర్ రావు, ప్రముఖ యూట్యూబ్ వర్షిణి, ముత్యాల దామోదర్, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై మరిమడ్లలో కొవ్వొత్తుల ప్రదర్శన

**సూర్య కోనరావుపేట**

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవా లని కోనరావుపేట



పాస్టర్లు డిమాండ్ చేశారు. కోనరావుపేట మండలం లోని మరిమడ్ల లో ఆదివారం రాత్రి కోవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి అధికా రంలోకి వచ్చిన నాటి నుండి మైనార్టీలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్, మణిపూర్ సంఘటనలు బిజెపి మతోన్మాదానికి ప్రతీకలని, నేడు ఆంధ్ర రాష్ట్రాన్ని మరో ప్రయోగశాలగా మార్చే కుట్రలో భాగమే పాస్టర్ ప్రవీణ్ మృతి అని చెప్పారు. దీని వెనుకనున్న కుట్ర కోణాన్ని బహిరంగ పరచాలని, ఇటువంటి అమానుష సంఘటన లను ప్రజలు ముక్తకంఠంతో ఖండించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు జీవరత్నం, మల్యాల పాల్, గడప సంసోన్, నాయకులు కుమ్మరి దిలీప్, క్రిస్టియన్‌లు పాల్గొన్నారు.

# నాగేపల్లి మాజీ సర్పంచ్‌కు ఉగాది పురస్కార అవార్డు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

అఖిలభారత యాదవ కమిటీ ఆధ్వర్యం లో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాష్ట్ర యాదవ నాయకులు, జిల్లా నాయకులు ఆధ్వర్యంలో రామగిరి మండలం నాగేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొండవేణ ఓదేలు యాదవ్



తన గ్రామానికి చేసిన అభివృద్ధి మరియు కరోనా సమయంలో చేసిన సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డుకు ఎంపిక చేశారు. రాష్ట్ర యాదవ అధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, మారం తిరుపతి యాదవ్, యాదవ నాయకులు, రామగిరి మండలం యాదవ సంఘం అధ్యక్షుడు గిరవేణ రామన్న ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్‌ని అభినందించి ఉగాది పురస్కార అవార్డు అందచేసి శాలువాతో సత్కరించడం జరిగింది.